తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
మంగళవారం 20-05-2025 పేజీ :-20

# మణికొండలో అక్రమ నిర్మాణాలపై హైడ్రా అధికారుల దూకుడు



- భారీ పోలీసు బందోబస్తు వద్ద పార్కు స్థలంలో అక్రమ నిర్మాణాల కూల్చివేతలు
- అక్రమ నిర్మాణాలు కూల్చివేయడంతో హైడ్రా అధిరులకు కాలనీవాసుల జేజేలు
- ప్రభుత్వ భూములు ఎవరు ఆక్రమించిన కఠిన చర్యలు తప్పవు- హైడ్రా అధికారులు

రాజేంద్రనగర్, మే 19 (ప్రజా జ్యోతి)

ప్రభుత్వ భూములు ఎవరు ఆక్రమించిన కఠిన చర్యలు తప్పవని హైడ్రా అధికారులు హెచ్చరించారు. రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం మణికొండ మున్సిపాలిటీ పరిధిలో డాలర్స్ హిల్స్ కాలనీలో పార్కు స్థలం కబ్జా చేసే అక్రమ నిర్మాణాలు చేపట్టారని హైడ్రాధికారులకు ఫిర్యాదు చేసిన కాలనీవాసులు. గత 5 రోజుల క్రితం పార్కు స్థలంలో అక్రమ

మిగతా 2లో

# 75 వేల మెట్రిక్ టన్నుల ధాన్యానికి సరిపోవు గోనెసంచులు అందుబాటులో ఉంచాం

- సెంటర్ నిర్వాహకులు టాకింగ్ చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు పంపాలి
- సేకరించిన ధాన్యం డబ్బులు రూ.48 కోట్లు రైతుల ఖాతాలలో వేసాం
- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్

2లో

## మృతుని కుటుంబానికి క్లాస్ మెంట్స్ ఆర్థిక సాయం.

నలగొండ జిల్లా గట్టుప్పల మండలంలోని వెల్మకన్నె గ్రామానికి చెందిన వల్లేపు మల్లేషను (38)తన భార్య వేరే వ్యక్తితో అక్రమ సంబంధానికి అడ్డుగా వస్తున్నాడు అని పది రోజుల క్రితం హత్య చేసిన సంఘటన విషయం తెలిసిందే. మృతుడు మల్లేష్ కు ఇద్దరు కుమారులు ఉన్నారు. వీరికి సోమవారం మృతుని క్లాస్ మేట్స్ తన నివాసం వద్ద 24 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆ ఇద్దరు కుమారులకు ఎటువంటి సహాయం కావాలన్నా తన క్లాస్ మెంట్స్ అండగా ఉండి వారికి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. క్లాస్మేట్స్ భీమనపల్లి రాజు, బద్దం వెంకటేష్, బాబు, చిక్కుల స్వామి, హరినాథ్,తలకోల మధుకర్ రెడ్డి, షేక్ చిన్న గాలాబ్, షేక్ పెద్ద గాలాబ్, కర్నాటి కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆగని మట్టి దందా

- అక్రమంగా కాల్వ మట్టి రవాణా
- ఖాళీ అవుతున్న కెనాల్ కాల్వ మట్టి
- అర్ధరాత్రి, తెల్లవారుజామున దందా
- మట్టి దందాకు అధికారుల, నేతల అండదండాలు

2లో



# జూన్ 13 థియేటర్‌లోకి 'హౌ టు ట్రైన్ యువర్ డ్రాగన్'

హైదరాబాద్, మే 19 (ప్రజా జ్యోతి) :

యూనివర్సల్ పిక్చర్‌ల(వార్నర్ బ్రదర్స్ డిస్కవరీ ద్వారా పంపిణీ చేయబడింది) హౌ టు ట్రైన్ యువర్ డ్రాగన్ జూన్ 13 థియేటర్‌లోకి తిరిగి రావడంతో ఒక తరం యొక్క మాయాజాలాన్ని తిరిగి రగిలించనుంది. ఈసారి ఉత్కంఠభరితమైన లైవ్-యాక్షన్ అనుసరణలో అకాడమీ అవార్‌కు నామినేట్ చేయబడిన, గోల్డెన్ గ్లోబ్ విజేత చిత్రనిర్మాత డీన్ డెబ్లోయిస్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా హృదయాలను దోచుకున్న ప్రియమైన యానిమేటెడ్ గాథను తిరిగి ఊహించుకుంటుంది. ధైర్యవంతుడైన యువ వైకింగ్ హికప్‌గా మాసన్ థేమ్స్, నిర్భయమైన ఆస్ట్రిడ్‌గా నికో పార్కర్, స్టోయిక్ ది వాస్ట్‌గా తన ఐకానిక్ పాత్రను తిరిగి పోషించిన గెరార్డ్ బట్లర్ ప్రధాన తారాగణం. వారితో నిక్ ఫ్రాస్ట్, జూలియన్ డెన్నిసన్, గాబ్రియేల్ హెూవెల్, బ్రాన్విన్ జేమ్స్, హ్యారీ ట్రెవాల్డ్విన్, రూత్ కాడ్, పీటర్ సెరాఫినోవిచ్, ముర్రే మెక్‌ఆర్థర్ వంటి నక్షత్ర బృందం చేరింది.



# ఆగని మట్టి దందా

**జగదేవపూర్: మే 19(ప్రజాజ్యోతి) :** అక్రమార్కులకు కాదేది అనర్హం అన్నట్లు అక్రమార్కులు దొరికింది చాలు అన్నట్లు మట్టి దందాతో లక్షలు గడిస్తున్నారు. అర్ధరాత్రి తెల్లవారుజామున టిప్పర్లతో మట్టిని తరలిస్తూ కాల్వ మట్టిని లూటీ చేస్తున్నారు. పట్టించుకోవాల్సిన అధికారులు తమకేమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. అధికారులు, రాజకీయ నేతల అండదండలతో అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. జగదేవపూర్ మండలంలో కాళేశ్వరం ప్రాజెక్టు కెనాల్ కాల్వ నిర్మించారు. కాల్వ మట్టిని ఇరువైపుల నిల్వ చేసిన విషయం తెలిసిందే. కాగా కాల్వ మట్టిని అక్రమార్కులు తరలిస్తూ సోమ్ము చేసుకుంటున్నారు. రాయవరం నుండి జగదేవపూర్, పీర్లపల్లి వరకు కాల్వ మట్టిని రాత్రి వెళ్లలో జేసీబీ సహాయంతో టిప్పర్లలో తరలిస్తున్నారు. మట్టిని వెంచర్లకు, దుకాణ సముదాయాలకు, ఇళ్ల నిర్మాణానికి, కోళ్ల ఫారాల నిర్మాణాలకు విక్రయిస్తున్నారు. ఒక టిప్పర్ రెండు దూరభారాన్ని బట్టి రెండు వేల నుండి పది వేల వరకు అమ్ముకుంటున్నారు. కాల్వ మట్టిని తరలించాలంటే అధికారుల అనుమతి తప్పనిసరి. కానీ అక్రమార్కులు ఎలాంటి అనుమతి తీసుకోకుండానే మట్టి దందాను కొనసాగిస్తున్నారు. అధికారులు పట్టించుకోకపోవడం వల్ల మట్టి దందా నిర్వాహకులు రెచ్చిపోతున్నారు. వందకు కాల్ చేసిన సమయంలో మాత్రమే పోలీసులు హడావుడి చేసి తర్వాత పట్టించుకోవడం లేదన్నా ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. సంబంధిత అధికారులు మట్టి దందాను మాములుగానే తీసుకుంటున్నారన్నా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. రాత్రి వేళల్లో సూపర్ వైజర్ ఉన్న తను కూడా చూసి చూడనట్లుగానే వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాత్రి వేళల్లో టిప్పర్ల ద్వారా గజ్వేల్ నియోజకవర్గం పరిధిలోని వివిధ గ్రామాలకు తరలిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు పట్టించుకుంటారా లేదా చూడాలి మరి..!

## నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి



**కల్వకుర్తి మే 19 (ప్రజా జ్యోతి):** వెల్దండ మండల పరిధిలోని నాగురావ్ పల్లి తండా వాసుదేవ్ పూర్ గ్రామాలకు చెందిన సింగల్ విండో డైరెక్టర్ నాగులు నాయక్ కుమారుని రిసెప్షన్ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి వారి వెంట వెల్దండ మండల మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్ పెద్దాపూర్ మాజీ సర్పంచ్ శంకర్ నాయక్, సుభాష్, టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొండల్ యాదవ్, గిరి, కిరణ్ నాయక్, తదితరులు ఉన్నారు.

# నర్వ వాల్మీకి సంఘం అధ్యక్షునిగా కావలి వెంకటన్న





**నర్వ మే 19 ప్రజా జ్యోతి :** నర్వ గ్రామ వాల్మీకి సంఘం నూతన అధ్యక్షునిగా బోయ కావలి చిన్న వెంకటన్నను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వాల్మీకి సంఘం మండల అధ్యక్షుడు కావలి అయ్యన్న తెలిపారు. ఈ గ్రామ కమిటీ ఎన్నికను జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం నరసింహ,ప్రధాన కార్యదర్శి నీరజ్ ల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. గౌరవ అధ్యక్షులు గా గుడిసె ఆశప్ప,తిమ్మకోల చిన్న అయ్యన్న,సలహాదారులు గా చింత చెట్టు రాములు,డ్రైవర్ కొండన్న లతో పాటు ఉపాధ్యక్షులు కోట్ల వెంకటన్న,తిమ్మక్కల పెద్ద అంజన్న, ప్రధాన కార్యదర్శి కోట్ల రామకృష్ణ,కార్యదర్శి శ్రీపురం వెంకటన్న,ప్రచార కార్యదర్శి సంతబాజు శ్రీను,కోశాధికారి గడ్డం ఆంజనేయులు,కార్యవర్గ సభ్యులుగా బచ్చమల్ల వెంకటన్న,చింత చెట్టు వెంకటన్న,గంగ మొల్లో గంగన్న, గడ్డం చిన్న నరసింహులు, చింత చెట్టు పెద్ద అయ్యన్న, డోంగుల చంద్రప్ప,కోట్ల కురుమన్న,లింగమ్మోళ్ల వెంకటన్న, తిమ్మక్కోళ్ల పెద్ద కొండన్న,ఎద్దుల అంజి,డోంగుల నర్సింలు, డీజే రవి,బండి అయ్యన్న,గుడిసె అశోక్, జంగిటీ నరసింహులు,మెకానిక్ నవీన్,కోట్ల అయ్యన్న, శివన్నోళ్ళ కురుమన్న లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమం లో మండల నాయకులు బి రాములు,బోయపాటి నరసింహ, నర్వ మండల ప్రచార కార్యదర్శి కావలి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీ కార్యాలయం నందు ఫిర్యాదుల స్వీకరణ
## - జిల్లా ఎస్పీ శ్రీమతి డి.జానకి, ఐపీఎస్

**మహబూబ్ నగర్ జిల్లా:** సోమవారం జిల్లా పోలీసు కార్యాలయం నందు ఎస్పీ గారు ఫిర్యాదులను స్వీకరించి సంబంధిత ప్రాంతాలలోని లతో ఫోన్ ద్వారా మాట్లాడి, ఫిర్యాదు దారులకు తక్షణంగా న్యాయం జరగాలంటూ ఆదేశాలు జారీ చేశారు. ప్రజల భద్రత, న్యాయం, నమ్మకాన్ని పెంపొందించేందుకు పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తోందని ఆమె పేర్కొన్నారు. అంతేకాకుండా, పోలీసు వ్యవస్థపై ప్రజలు నమ్మకంతో ముందుకు రావాలని, ఎవరికైనా న్యాయం ఆలస్యం అవుతున్నా, లేదా సమస్యలు ఎదురవుతున్నా, నేరుగా జిల్లా పోలీసు కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. ప్రతి ఫిర్యాదును ప్రాధాన్యతగా తీసుకొని, బాధితులకు సత్వర న్యాయం చేయడమే తన బాధ్యతగా భావిస్తున్నానని ఎస్పీ గారు తెలిపారు. ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, బాధితులకు సత్వర న్యాయం అందించేందుకు ప్రతి సోమవారం జిల్లా పోలీస్ ఈ కార్యక్రమం నిర్వహించబడుతున్నదని జిల్లా ఎస్పీ శ్రీమతి డి. జానకి, ఐపీఎస్., గారు తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి ఆయా ఫిర్యాదులను సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ ద్వారా తెలియజేసి, బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, పోలీస్ స్టేషన్లకు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుతో అధికారులు మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వారి వినతులను గౌరవంతో స్వీకరించాలని సూచించారు. అవసరమైతే, క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్టపరంగా న్యాయం జరిగేలా చూడాలని ఆమె తెలిపారు. ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో నమోదు చేసి, పరిష్కార స్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించడం జరుగుతోందని చెప్పారు. ఇలా చేయడం వల్ల ప్రజల్లో పోలీస్ శాఖపై విశ్వాసం మరింత పెరుగుతుందని పేర్కొన్నారు. ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా, తక్షణమే స్పందన లభించేలా చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ డి. జానకి గారు అన్నారు.



## మణికొండలో అక్రమ నిర్మాణాలపై
# హైడ్రా అధికారుల దూకుడు

నిర్మాణాలను పరిశీలించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్. సోమవారం తెల్లవారుజామున భారీ పోలీసు బందోబస్తు మధ్య డాలర్స్ కాలనీలో పార్కు స్థలం నిర్మించిన అక్రమ నిర్మాణాలు హైడ్రాధికారులు కూల్చివేశారు. ప్రభుత్వ స్థలాలను పార్కు స్థలాలను ఎవరు అక్రమ నిర్మాణాలు చేపట్టిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కూల్చివేసిన స్థానంలో మరోసారి అక్రమ నిర్మాణాలు చేపడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. చెరువులు, నాళాలు, కుంటలు, వరద కాలువలతో పాటు ప్రభుత్వ స్థలాల్లో ఎవరు ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టిన నేరుగా హైడ్రా కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని సూచించారు.

## అభివృద్ధిలో దూసుకుపోతున్న
## తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి.

**హైదరాబాద్ :** ప్రజాభవన్ లో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలిసిన రష్యా కాన్సుల్ జనరల్ వాలెరి ఖోడ్జాయేవ్. అభివృద్ధిలో దూసుకుపోతున్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి. కలిసి పని చేద్దామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు రష్యా కాన్సుల్ జనరల్ వాలెరి ఖోడ్జాయేవ్ ను కోరారు. ఆదివారం సాయంత్రం ప్రజాభవన్ లో రష్యా కాన్సుల్ జనరల్ వాలెరి ఖోడ్జాయేవ్ (%ఋశ్రీవతీఱఅ ఖష్ట్రశీఓఱవవ%) ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రష్యా కాన్సుల్ జనరల్ వాలెరి ఖోడ్జాయేవ్ కు వివరించారు. దేశంలో తెలంగాణ కొత్త రాష్ట్రం అయినప్పటికీ అభివృద్ధిలో దూసుకు వెళ్తున్నదని చెప్పారు. హైదరాబాద్ నగరంలో 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ నిర్మాణం చేస్తున్నామని, రాష్ట్రంలో ఫార్మా ఇండస్ట్రీ తో పాటు ఇతర పరిశ్రమల అభివృద్ధికి అదే విధంగా హార్డ్వేర్, సాఫ్ట్వేర్ విస్తరణకు కావలసిన సహకారాన్ని ప్రభుత్వం అందించి ప్రోత్సహిస్తున్నదని తెలిపారు. టెక్స్ టైల్, కోల్ ఇండస్ట్రీ బయోటెక్నాలజీ, టీ హబ్, ఐటీ ఇండస్ట్రీ అభివృద్ధి గురించి వివరించారు.




## నేడు ఉపాధి హామీ పనులపై ప్రజా వేదిక న్చార్జి ఎంపీడీవో శైలజ

**యాచారం, మే 19 (ప్రజాజ్యోతి):** నేడు ఉపాధి హామీ పనులపై (సోషల్ ఆడిట్) ప్రజా వేదిక నిర్వహించనున్నట్లు ఇంచార్జీ ఎంపీడీఓ శైలజ సోమవారం తెలిపారు. ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పథకంలో భాగంగా ఉదయం 10 గంటలకు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ప్రజా వేదిక నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మండలంలో గత ఏడాది ఏప్రిల్ నుంచి ఈ ఏడాది మార్చి చివరి వరకు జరిగిన ఉపాధి హామీ పనులపై ప్రజా వేదిక నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. 16వ సామాజిక తనిఖీలో సామాజిక తనిఖీ బృందం గ్రామాలలో ఈ నెల నుండి 19 వరకు తనిఖీ నిర్వహించారని నిర్వహించిన సామాజిక తనిఖీ నివేదికపై రేపు ఉదయం 10 గంటలకు ప్రజావేదిక జరగనున్నట్లు పేర్కొన్నారు. ప్రజా వేదికలో సంబంధిత అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు సమయానికి హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



**యాచారం, మే 19 (ప్రజాజ్యోతి):** సైబర్ నేరాలు రోజురోజుకీ పెరిగిపోతున్న క్రమంలో సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఏసీపి కేపీవి రాజు పేర్కొన్నారు. సోమవారం మాల్ నల్లవెల్లి ఎక్స్ రోడ్డు వద్ద ప్రజలకు సైబర్ నేరాలు, దొంగతనాలు, చైన్ స్నాచింగ్, మాదకద్రవ్యాల నియంత్రణ ఇతర వాటిపై అవగాహన కల్పించారు. మహిళలు వాహనాలపై వెళ్తున్న క్రమంలో కొంగుతో ఆభరణాలను భద్రపరుచుకోవాలని అన్నారు. లేదంటే అదే అదునుగా భావించి ఆభరణాలను దొంగలు దొంగిలించే అవకాశం ఉంటుందన్నారు. పెరిగిపోతున్న టెక్నాలజీకి అనుగుణంగా సైబర్ నేరగాళ్లు విస్తృతమయ్యారని పేర్కొన్నారు. సైబర్ నేరగాళ్లు ఏదో ఆశ చూపి మాటల గారడీ చేస్తారని ఫోన్ చేసి బ్యాంకు ఖాతా, ఆధార్ ఇతర వివరాలు అడిగి రహస్య సమాచారం ద్వారా బ్యాంకు ఖాతాలను ఖాళీ చేస్తారన్నారు. ముఖ్యంగా యువత ఆన్లైన్ గేములకు, మాదకద్రవ్యాల వాడకానికి యువత దూరంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ వాడకంతో యువత శక్తి విచ్ఛిన్నమవుతుందని దాడులు, నేరాలు పెరిగిపోతున్నాయన్నారు. డ్రగ్స్ నిర్మూలనకు పోలీసులకు సహకరించాలని కోరారు.

## సత్యసాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో డేటా ఇంజినీరింగ్ శిక్షణ పూర్తి



**శ్రీ నగర్ కాలనీ, మే19,(ప్రజాజ్యోతి) :** శ్రీ సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో 90 రోజుల పాటు నిర్వహించిన డేటా ఇంజినీరింగ్ నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 80 మంది నిరుపేద గ్రాడ్యుయేట్లకు శిక్షణ పూర్తయినట్లు తెలిపారు. వారికి ధ్రువపత్రాలు అందజేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా 22 మంది విద్యార్థులకు ఉద్యోగ నియామక పత్రాలను కూడా అందజేసినట్లు పేర్కొన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో డేటా ఇంజినీరింగ్ రంగంలో అవసరమైన ముఖ్యమైన సాంకేతిక నైపుణ్యాలను విద్యార్థులకు అందించామన్నారు. పైథాన్, ఎస్క్యూఎల్, పవర్ బీఐ వంటి అంశాలపై సమగ్ర శిక్షణ ఇవ్వడంతో పాటు, సాఫ్ట్ స్కిల్స్, కెరీర్ కౌన్సెలింగ్ కూడా అందించామన్నారు. విద్యార్థులు తమ కెరీర్‌లోనూ, వ్యక్తిగత జీవితంలోనూ మానవ విలువలను పాటించాలని, భగవాన్ శ్రీ సత్యసాయి బాబా బోధనల మేరకు సేవాభావంతో ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు శ్రీ సత్యసాయి సేవా సంస్థల రాష్ట్ర అధ్యక్షులు వెంకటరావు తెలిపారు. నిరుపేద గ్రాడ్యుయేట్లకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో శ్రీసత్యసాయి సేవా సంస్థలు నిరంతరం కృషి చేస్తున్నాయని ఈ సందర్భంగా నిర్వాహకులు తెలిపారు. మానవ విలువలు, నిస్వార్థ సేవ అనే సూత్రాల ఆధారంగా ఇలాంటి మరిన్ని నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని వారు వెల్లడించారు.

## నాణ్యత నమ్మకానికి ప్రతి రూపంగా సియా క్లినిక్

**పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క**



**ఎల్బీ.నగర్,(ప్రజా జ్యోతి ప్రతినిధి) :** నాణ్యతకు నమ్మకానికి ప్రతి రూపంగా సియా క్లినిక్ పని చేయాలని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. సోమవారం కొత్తపేట గ్రీన్ హిల్స్ కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన సియా స్కిన్, హెయిర్, బాడీ క్లినిక్స్, ది గ్లోబల్ స్టూడియో సెలూన్ ను ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కల్వ సుజాత గుప్త తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. నిర్వాహకులకి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకి చేరువలో సియా క్లినిక్ ఏర్పాటు చేయటం అభినందనీయమని,ఎవరిపై ఆధారపడకుండా స్వయం కృషి తో ఎదగడం అనే ఆలోచన సంతోషాదయాకమని ఈ సందర్భంగా అన్నారు నాణ్యతకు ప్రామాణికకు ప్రతిరూపంగా సియా క్లినిక్ మొదటి ప్రాధాన్యతను ఇవ్వాలని కోరారు. వారు ఆర్థికంగా ఎదుగుతూ ఇతరులకి ఉపాధి కల్పించాలని కోరారు.అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ.. లగ్జరీ కేర్ పర్సనలైజ్డ్ ట్రీట్మెంట్ అన్ని రకాల చికిత్సలు ఇక్కడ లభిస్థాయని ప్రజలు సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ రాధ ధీరజ్ రెడ్డి, నాయకులు,స్థానిక ప్రజలు బందు మిత్రులు పాల్గొన్నారు.

## కురుమల స్మశాన వాటికల అభివృద్ధి కోసం కృషి చేస్తా



**కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్**

**బాలానగర్, మే 19 (ప్రజా జ్యోతి) :** కురుమ కులస్తుల స్మశాన వాటిక అభివృద్ధి కోసం ఎల్లవేళల కృషి చేస్తానని ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ మండల సతీష్ గౌడ్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్ శివాలయం నగర్ సమీపంలో ఉన్న ఇండస్ట్రియల్ ఏరియాలో కురుమ కులస్తులకు సంబంధించిన స్మశాన వాటిక కొరకు స్మశాన వాటిక అభివృద్ధి కొరకు రూ. 31 లక్షల నిధులతో సోమవారం కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ స్థానిక కుర్మ కులస్తుల పెద్దలతో కలిసి పనులను ప్రారంభించారు. ఈ మేరకు కార్పొరేటర్ సతీష్ గౌడ్ మాట్లాడుతూ గత రెండు నెలల కింద ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు డివిజన్లోని అన్ని స్మశాన వాటికలు సందర్శించి దానిలో మిగిలి ఉన్న పనుల ఏర్పాటు కొరకు అంచనాలు తయారు చేసి రూ.31 లక్షల నిధులు మంజూరు చేపించారు. అందులో భాగంగా సోమవారం పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కంచి మహేందర్, కంచి స్వామి, కంచి చిట్టిబాబు, కంచి శివ, శ్రీనివాసరెడ్డి, రాధాకృష్ణ, బాపిరెడ్డి, మల్లేష్ పాల్గొన్నారు.



## ఘనంగా హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠాపన

**పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బండి రమేష్**

**కూకట్ పల్లి, మే 19 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి కాలనీ డివిజన్ పరిధిలోని మూడో రోడ్డు లోని శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో సోమవారం హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠాపన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ హాజరయ్యారు. ఇక్కడ జరిగిన పూర్ణ హోమం ఇతర పూజా కార్యక్రమాలలో రమేష్ పాల్గొని నిర్వాహకులను అభినందించారు. అనంతరం భక్తులకు అన్న సంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు ఎల్లారెడ్డి, ఎమ్మెస్ ఎన్ రాజు, నాయకులు ప్రవీణ్, నితీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## హోప్ ఆఫ్ హంగర్ సంస్థ నిరుపేదలకు నిత్యవసర సరుకులు అందించడం అభినందనీయం

**ు కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్**

**కూకట్ పల్లి, మే 19 (ప్రజా జ్యోతి) :** హోప్ ఆఫ్ హంగర్ చారిటబుల్ ట్రస్ట్ ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ చేతులమీదుగా డివిజన్ పరిధిలో ఉన్న వృద్ధ నిరుపేద మహిళలకు బియ్యము, నిత్యావసర సరుకులను అందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తమ డివిజన్ లోని పేద ప్రజలకు సేవ చేస్తున్న హోప్ ఆఫ్ హంగర్ సంస్థ వ్యవస్థాపకురాలు ఆలేఖ్యకు, వారి బృందానికి కృతజ్ఞతలు తెలియచేసారు. మా డివిజన్ లో పేద మధ్యతరగతి కుటుంబాలు ఎక్కువగా ఉన్నాయని కాబట్టి అటువంటి వారిలో ఒంటరిగా జీవిస్తు నిరుపేదలైన వృద్ధ మహిళలను ఎంపికచేసి వారికి బియ్యం, కిరాణా సరుకులు అందించడం జరిగిందని అన్నారు. సాఫ్ట్ వేర్ ఉద్యోగాలు చేస్తూ, సమాజసేవ చేయాలనే మంచి ఉద్దేశంతో బృందంగా ఏర్పడి ఎంతోమంది పేదవారి బ్రతుకుల్లో వెలుగులు నింపుతున్న హోప్ ఆఫ్ హంగర్ సంస్థ రానున్న రోజుల్లో కూడా ఇంకా ఎక్కువ మంది పేదవారికి సహాయసహకారాలు అందిస్తు సేవా కార్యక్రమాలు కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో షౌకత్ అలీ మున్నా, వెంకటేశ్వరావు, రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## బాలానగర్ లో డ్రైనేజీ సమస్య తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలి

**అధికారులను ఆదేశించిన కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి**

**బాలానగర్, మే 19 (ప్రజా జ్యోతి):** కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని వినాయక నగర్ లోని పంచవటి అపార్ట్మెంట్ వాసులు డ్రైనేజీ నీరు సాఫీగా వెళ్లడం లేదని, అలాగే రానున్న వర్షాకాలన్ని దృష్టి లో ఉంచుకుని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా డ్రైనేజీ లైన్ క్లియర్ చేయాలని బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి దృష్టికి స్థానికులు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ అధికారులతో కలిసి ఆయా ప్రాంతంలో పర్యటించారు. ఈ నేపథ్యంలో డివిజన్ పరిధిలోని పంచవటి అపార్ట్మెంట్ వాసులకు రానున్న వర్షాకాలంలో వరద నీరు లోతట్టు ప్రాంతాల్లోకి రాకుండా సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ




కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం ఏఈ ఆషా, అసిస్టెంట్ ఏఈ కవిత, వర్క్ ఇన్స్పెక్టర్ రాములుతో పాటు స్థానికులు వెంకట్ రెడ్డి, దేవులపల్లి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు .

## అనుమతిలేని చైతన్య పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

**సిద్దిపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామగల్ల నరేష్**

**చేర్యాల మే19 (ప్రజాజ్యోతి):** చేర్యాల పట్టణకేంద్రంలో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా దాదాపు రెండు సంవత్సరాల నుండి యదేచ్చగా పేద మధ్యతరగతి విద్యార్థుల నుండి లక్షల రూపాయల ఫీజును వసూలు చేస్తూ శ్రీ చైతన్య కార్పొరేట్ పాఠశాల చేర్యాలలో నడుస్తుంటే కనీసం విద్యాశాఖ అధికారులు రెండు సంవత్సరాల నుండి ఎలాంటి చర్యలు తీసుకోలేదని సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరికి అఖిల భారత విద్యార్థి సమాఖ్య ( %ూ¤ూఖీ% )నాయకులు పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామగల్ల నరేష్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుండి చేర్యాల ప్రాంతంలో శ్రీ చైతన్య కార్పొరేట్ పాఠశాల యదేచ్ఛగా నడుస్తుంటే విద్యాశాఖ అధికారులు పట్టించుకుపోగా ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసిన పట్టించుకోవడంలేదని స్థానిక ఎంఈఓ అదే విధంగా జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య పాఠశాల యాజమాన్యానికి వత్తాసు పలుకుతున్నారని యదేచ్చగా గతంలో మూసివేసిన పాఠశాల పేరు మీద పాఠశాల నడిపిస్తుంటే విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరైన పద్ధతి కాదని అన్నారు. మొన్నటి పదవ తరగతి పరీక్షలకు శ్రీ చైతన్య కార్పొరేట్ పాఠశాల విద్యార్థులను శుభోదయ విద్యానికేతన్ పేరు మీద హాల్ టికెట్లు జారీ చేసి బోర్డ్ ఎగ్జాంకు పంపించిడం జరిగింది అన్నారు. విద్యాశాఖ అధికారుల కనుసన్నల్లోనే ఇదంతా నడుస్తుందని ఏలాంటి అనుమతులు లేకున్నా కార్పొరేట్ పాఠశాలకు వత్తాసు పలుకుతున్న విద్యాశాఖ అధికారులపై అదేవిధంగా పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ మను చౌదరి గారికి ఏఐఎస్ఎఫ్ గా ఫిర్యాదు చేశామని తెలియజేశారు వెంటనే ఈ సంవత్సరం జూన్ అకాడమీ ప్రారంభంలోపు ఈ పాఠశాలను మూసివేసి అందులో చదువుతున్న




విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలకు బదిలీ చేయాలని కలెక్టర్ ను కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్పందిస్తూ దానిపై పూర్తి విచారణ జరిపించి పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకొని శ్రీ చైతన్య పాఠశాలను మూసివేస్తామని హామీ ఇచ్చారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ చేర్యాల మండల కార్యదర్శి ఎస్కె యాసిన్, జిల్లా నాయకులు గిరిక అభినయ్ తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశంలో న్యూసెన్స్ చేస్తున్న ట్రాన్స్ జెండర్స్ బైండోవర్

**అబ్దుల్లాపూర్ మెట్టు మే19 (ప్రజా జ్యోతి) :** బహిరంగ ప్రదేశంలో అసభ్యకరంగా ప్రవర్తిస్తూ సామాన్య ప్రజలకు ఇబ్బంది కలిగించేలా న్యూసెన్స్ క్రియేట్ చేస్తున్న ఇద్దరు ట్రాన్స్ జెండర్స్ ను బైండోవర్ చేసిన సంఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.నాగరాజు గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం చెరుకు ఆశ, వాక్తోతు మౌనిక అనే ఇద్దరు ట్రాన్స్ జెండర్స్ ఆదివారం రాత్రి 11 గంటల సమయంలో హయత్ నగర్ లోని అనన్య రిసార్ట్ ముందు సామాన్య ప్రజలు రాకపోకలు కొనసాగించే ప్రదేశంలో ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా అసభ్యకరంగా ప్రవర్తించారు. సమాచారం అందుకున్న హయత్నగర్ పోలీసులు సోమవారం ఇద్దరు ట్రాన్స్ జెండర్స్ ను అదుపులోకి తీసుకొని హయత్ నగర్ తహసీల్దార్ ముందు హాజరు పరిచారు. వీరిద్దరూ సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగించిన నేపథ్యంలో వారిని బైండోవర్ చేసి 50వేల రూపాయల వ్యక్తిగత పూచికత్తుపై విడిచి పెట్టారు. నేటి



నుండి ఒక సంవత్సరం లోపు ఇలాంటి ఘటన పునరావృతం అయితే 50వేల రూపాయల జరిమానా లేదా జైలు శిక్ష విధించబడుతుందని హెచ్చరించారు అన్నారు. బహిరంగ ప్రదేశాల్లో అసభ్యకరంగా ప్రవర్తించిన, సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి. నాగరాజు గౌడ్ హెచ్చరించారు.

# ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం..

**నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి.....**

**53 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ...**



**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి:** తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజా సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వం తోని సాధ్యమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు.. సోమవారం పెద్ద శంకరంపేట కేంద్రంలోని రైతు వేదికలో 53 మంది లబ్ధిదారులకు 53 లక్షల 6 వేల రూపాయల కల్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను పంపిణీ నీ తో పాటు 25 మంది లబ్ధిదారులకు 11 లక్షల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.. నిరుపేద ప్రజలకు ఆడపిల్ల పెళ్లి భారం కాకూడదన్న సమున్నత లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాల ద్వారా ఆర్థిక సాయం అందజేస్తూ అండగా నిలుస్తుందని తెలిపారు.. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్.. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాయిని మధుసూదన్.. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నారా గౌడ్ ,ఆర్యన్ సంతోష్ కుమార్ ,దేవేందర్, పెరమానుగౌడ్ ,సంగమేశ్వర్ సేటు ,లబ్ధిదారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు ..

# పార్టీ కోసం కష్టపడ్డ వారిని కాపాడుకుంటాం




**శివ్వంపేట ప్రజాజ్యోతి మే 19:** పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీ కోసం నిలబడి పార్టీనీ కాపాడుకున్న వారికి పార్టీలో సముచిత స్థానం ఇచ్చి,వారిని పార్టీ కాపాడుకుంటుంది అని నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి అన్నారు,శివ్వంపేట మండలం గోమారం గ్రామంలో గల జీవైఎం ఫంక్షన్ హాల్ లో సోమవారం నాడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంవిధాన్ బచావో కార్యక్రమంతో పాటు,పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు దరఖాస్తులు స్వీకరణ కార్యక్రమంలో నిర్వహించారు,పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల అధికారిగా నియమించబడిన మెట్టు సాయికుమార్ కార్పొరేషన్ చైర్మన్,జాతీయ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి వర ప్రసాద్,జిల్లా అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్,నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజి రెడ్డి, ఆధ్వర్యంలో గ్రామ కమిటీ అధ్యక్షులు దరఖాస్తులు తీసుకున్నారు,ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి,రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి,మండల అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా,మాధవరెడ్డి,మాజీ జెడ్పిటిసి కమలాపూర్ సింగ్, వేణుగోపాల్ రెడ్డి, సుధీర్ రెడ్డి,గంగాధర్,భవనగారి శ్రీనివాస్, కొడకంచి శ్రీనివాస్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు,పాల్గొన్నారు,


# మేజర్ గ్రామపంచాయతీ శివ్వంపేట కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షునికి దరఖాస్తు చేసుకున్న వారాల గణేష్



**శివ్వంపేట ప్రజాజ్యోతి మే 19:** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మండల,గ్రామ కమిటీల ఏర్పాటు ప్రక్రియ ప్రారంభించిన తరుణంలో శివ్వంపేట మండల కేంద్రమైన మేజర్ గ్రామపంచాయతీలో కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా దరఖాస్తు చేసుకున్న శివ్వంపేట మండల కేంద్రం కి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు వారాల గణేష్,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కష్ట కాలంలో పార్టీకి అండదండగా ఉన్నామని,నాకు కాంగ్రెస్ పార్టీ న్యాయం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు,వారి వెంట శివ్వంపేట మండల సీనియర్ నాయకులు నవీన్ గుప్తా,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్,గడ్డిమీద కృష్ణ గౌడ్,బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్,బాసంపల్లి ప్రభు లింగం గౌడ్,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు,

# ఆర్థిక సాయం అందజేత

**మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త.**



**శివ్వంపేట ప్రజాజ్యోతి మే 19:** శివ్వంపేట మండలం టిక్య దేవమ్మగూడెం గ్రామపంచాయతీలోని తుక్య తండాకు చెందిన లుంసావత్ విఠల్ భార్య శాంతి అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది,బాధిత కుటుంబాని పరామర్శించిన మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త,వారి సొంత నిధులు నుండి 5000 వేల రూపాయలు ఆర్థిక సాయం, ఒక నెల సరిపోయే నిత్యవసర సరుకులు అందజేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో శివ్వంపేట మాజీ ఉప సర్పంచ్ పద్మ వెంకటేష్,రాజేందర్, బాసంపల్లి పోచ గౌడ్,ఫుల్ సింగ్,బిక్య,తేజ,జగన్, లచ్చిరాం, తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి మల్లేపల్లి అధ్యక్షుడిగా ఆవుల మధు నియామకం

**హైదరాబాద్, మే 19 (ప్రజా జ్యోతి) :** బిజెపి మల్లెపల్లి డివిజన్ నూతన అధ్యక్షులుగా సీనియర్ నాయకులు ఆవుల మధు నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆవుల మధును బిజెపి ఎస్సీ మోర్చా స్టేట్ వైస్ ప్రెసిడెంట్ జి.అంబేద్కర్, ఆసిఫ్ నగర్ ప్రెసిడెంట్ ముఖేష్ లు ఆదివారం నాంపల్లిలో ఘనంగా సన్మానించి అభినందించారు. మధు మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి పార్టీ పదవిని ఇచ్చిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## నూతనంగా ఫెర్టిలైజర్ ప్రారంభోత్సవం



**రాయికోడ్ మే 19( ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని జంబిగి గ్రామంలో ప్రోపరేటర్ ఒగ్గు నాగరాజు ఆధ్వర్యంలో సోమవారం నూతనంగా శ్రీనిధి ఫెర్టిలైజర్స్ దుకాణం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గుర్తింపు పొందిన నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అందుబాటులో ఉంటాయని రైతు సోదరులకు వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, ఒగ్గు రమేష్, అనిల్ రెడ్డి,మైబలి, రఫీ,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**శివ్వంపేట ప్రజాజ్యోతి మే 19:** శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామంలో 10 లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్డు పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి దామోదర రాజనర్సింహ,నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి సహకారంతో పది లక్షల రూపాయలు సాక్ష్యం కావడం జరిగిందన్నారు. అదేవిధంగా పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త ఆధ్వర్యంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించినట్లు తెలిపారు.కార్యక్రమంలో బండారి నాగేష్, బుర్ర మురళి గౌడ్,మధు,సతీష్,నర్సింలు, హనుమంత్, రవీందర్,విష్ణు,లచ్చయ్య పాల్గొన్నారు.



## పలు వార్డుల్లో మున్సిపల్ కమిషనర్ పర్యటన

**చేర్యాల,మే19 (ప్రజాజ్యోతి):** చేర్యాల పట్టణంలోని వార్డుల పర్యటనలో భాగంగా సోమవారం రోజున గాంధీ చౌరస్తా యందు నిర్మాణంలో ఉన్నటువంటి బ్రిడ్జి పనులను పరిశీలించారు చేర్యాల మున్సిపల్ కమిషనర్ నాగేందర్. రాబోయే వర్షా కాలాన్ని దృష్టిలో ఉంచుకొని పనులను నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ కు కమిషనర్ ఆదేశించారు.మొన్న కురిసిన వర్షానికి సం బంధించి ఏర్పడ్డ పరిస్థితులను, ప్రజల ఇబ్బందులను తెలుసుకుని డీ వాటరింగ్ పంపు ఏర్పాటు చేసి నిలిచిన నీటిని తీసివేయాలని ఆదేశించారు. ఈ పర్యటనలో సంబంధిత అధికారులు, ప్రజలు, కాంట్రాక్టర్ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు ఐదు రోజుల శిక్షణ



**జగదేవపూర్: మే 19(ప్రజాజ్యోతి):** ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు తేది 20నుండి 24వరకు వృత్యంతర శిక్షణ జగదేవపూర్ బాలికల పాఠశాల యందు ఉంటుందని మండల విద్యాధికారి శ్రీ యం మాధవరెడ్డి గారు మండల వనరుల కేంద్రం లో ఏర్పాటు చేసిన యం ఆర్ పి ల సన్నాహక సమావేశంలో తెలిపారు. ఈ శిక్షణ లో ఈ విద్యా సంవత్సరం పాఠశాల కార్యక్రమాలు, ఎఫ్ ఎల్ ఎన్, అన్ని పాఠ్య పుస్తకాల పాఠ్యాంశ నిర్మాణ క్రమం పై పూర్తి అవగాహన కల్పిస్తూ, కృత్యాధారణ బోధన పై పూర్తి అవగాహనా కల్పిస్తూ ఉపాధ్యాయుల్లో ఉన్న బెస్ట్ ప్రాక్టీసెస్ ను ప్రదర్శిస్తారని దీనికి ప్రాథమిక పాఠశాలల్లో పనిచేస్తున్న ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు ఎస్ జి టీ లందరు తప్పకుండ హాజరు కావాలని చెప్పారు ఈ కార్యక్రమంలో యం ఆర్ పి లు శంకర్, భాస్కర్, శివప్రసాద్ సి ఆర్ పిలు దయానంద్, రమణ అరుంధతి పాల్గొన్నారు.

## పోచమ్మ దయతో సుభిక్షంగా ఉండాలి

**తొగుటమే 19 (ప్రజా జ్యోతి):** పోచమ్మ చల్లటి చూపుతో సకాలంలో వర్షాలు కురిసి, పాడిపంటలతో ప్రజలంత సుభిక్షంగా ఉండాలని దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి. అమ్మవారిని వేడుకున్నారు.మండల పరిధిలోని లింగాపూర్ గ్రామంలో పోచమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులు శ్రీనివాస్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమ%శ%లో మాజీ ఎంపీపీ గాందారి లత నరేందర్ రెడ్డి.బ్లాక్ కాంగ్రెస్అధ్యక్షుడు పాతూరి వెంకటస్వామి గౌడ్ జిల్లా నాయకులు మాజీ సర్పంచ్ సిలువేరి రామ్ రెడ్డి. సోలిపేట ప్రసాద్ రెడ్డి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉశ్లేంగాలసాయి ముదిరాజ్.మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాచ్చయ్య. సీనియర్ జర్నలిస్ట్ కృష్ణ గౌడ్.జీడిపల్లి స్వామి, నాగరాజ్. నరేష్.కొత్తపల్లిభాను తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన మద్యం ధరలు తగ్గించాలి

**గ్రామాల్లో విచ్చల విడిగా బెల్టు షాప్ లు**

**రాష్ట్ర ఆదాయం కోసం మద్యం ప్రియులపై ఆర్థిక బారం మోపద్దు**

**బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున్ రెడ్డి**



**హుస్నాబాద్, మే 19 (ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం మద్యం ధరల పెంచి మద్యం ప్రియులపై అధిక ఆర్థిక భారం మోపుతుందని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున్ రెడ్డి అన్నారు.ఒసోమవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటి కే గ్రామాల్లో విచ్చల విడిగా బెల్టు షాప్ లు పెట్టి అడ్డగోలుగా దొసుకుంటున్నారన్నారు. మరో పక్క రాష్ట్ర ఆదాయం కోసం మద్యం సీసాలపై ధరలు పెంచినా రు. ప్రభుత్వ నిర్ణయం దాదాపు ఇంటి ఇంటికీ అధిక భారం పడే విధంగా తీసుకున్నారని ప్రజల పై ఎలాంటి ధరల భారం మోపము అని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు మాట మార్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ గద్దె నెక్కడం కోసం అడ్డగోలుగా హామీలు ఇచ్చి ప్రజలన్ని ఇబ్బందులు గురి చేస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చలేక తప్పించుక తిరుగుతుందని కనీసం ఇప్పటికైన ప్రభుత్వం ప్రజావ్యతిరేక నిర్ణయాలు మానుకొని ప్రజలపై ఆర్థిక భారం పడకుండా చూడాలని కోరారు. లేకుంటే ప్రజల పక్షాన బిఆర్ఎస్ పోరాడుతుందని హెచ్చరించారు.

# 75 వేల మెట్రిక్ టన్నుల ధాన్యానికి సరిపోవు గోనెసంచులు అందుబాటులో ఉంచాం





**వికారాబాద్ ప్రతినిధి, మే 19( ప్రజా జ్యోతి):** రైతుల నుంచి కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు పంపించాలని అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ సెంటర్ నిర్వాహకులను ఆదేశించారు. సోమవారం జిల్లాలోని బొమ్మపల్లి, దోమ మండలం లోని వరి కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. తనిఖీల్లో భాగంగా సెంటర్ కి వచ్చిన దాన్యమును వెంటనే రైతుల నుంచి కొనుగోలు చేసి టాకింగ్ చేసిన విధంగా రైస్ మిల్లులకు వరి ధాన్యం వెంటనే పంపవలసిందిగా సెంటర్ ఇన్చార్జిలకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. వికారాబాద్ జిల్లాలోని 128 వరి కొనుగోలు కేంద్రాలకు 20 లక్షల గోనె సంచులను సరఫరా చేయడం జరిగిందన్నారు, సుమారుగా 75 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యము కొనుటకు సరిపోతుందని, ఇప్పటివరకు మన జిల్లాలో 33,226 మెట్రిక్ టన్నుల వరి ధాన్యమును రైతుల నుంచి కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించడం జరిగిందని తెలిపారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన 33,226 మెట్రిక్ టన్నుల వరి ధాన్యమునకు గాను 48 కోట్ల రూపాయలు నేరుగా రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 1.40 లక్షల గోనె సంచులు బఫర్ గోడౌన్ నందు అందుబాటులో ఉన్నవని, రైతుల పండించిన ప్రతి చివరి గింజను కొనుగోలు చేస్తామని రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా కావలసిన గోనె సంచులను లారీలను అందుబాటులో ఉంచటం జరిగిందని తెలియజేశారు, రైతులు కూడా కొనుగోలు కేంద్రాలకు వరి ధాన్యమును తాలు, చెత్త మరియు తేమ శాతం వచ్చిన వరి ధాన్యమును వరి కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలని తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకూడదని జిల్లా యంత్రాంగం అంతయు అందుబాటులో ఉందని అన్నారు. ఈ తనిఖీల లో ఏ ఎస్ ఓ తుక్య నాయక్, డిటిసిఎస్ గణేష్ లు ఉన్నారు.

## ఎన్.టీ.ఆర్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో రక్తదానం

**నాగర్ కర్నూల్, మే 19 ప్రజా జ్యోతి :** జూనియర్ ఎన్టీఆర్ గారి 42 వ జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా ఎన్టీఆర్ అభిమానుల ఆధ్వర్యంలో స్థానిక రామాలయంలో పాలమూరు బ్లడ్ బ్యాంక్ సహకారంతో రక్తదాన శిబిరం నిర్వహించినట్లు ఎన్టీఆర్ అభిమాన సంఘం జిల్లా అధ్యక్షులు తిరుమందాస్ రాజేష్ గౌడ్ గారు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా తిరుమందాస్ రాజేష్ గౌడ్ మాట్లాడుతూ రాబోయే రోజులలో ఇటువంటి సేవా కార్యక్రమాలు మరెన్నో నిర్వహిస్తామని అన్నారు.కార్యక్రమంలో కుమార్,గిరి,శివలింగం, రాము,ఆరిఫ్ అభిమానులు పాల్గొన్నారు.





## సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలి

**- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**వికారాబాద్ ప్రతినిధి, మే 19(ప్రజా జ్యోతి):** ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజా సమస్యలపై వచ్చిన అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన తెలిపారు. ప్రజావాణిలో (119) దరఖాస్తులు రాగా రెవిన్యూ సమస్యలతో పాటు హౌసింగ్, డిపిఓ, ఇర్రిగేషన్, సర్వే ల్యాండ్ రికార్డు, పశు సంవర్ధక, డీఆర్ డిఓ(పెన్షన్), పోలీస్ శాఖలకు చెందిన అర్జీలు ఉన్నాయి. ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, ఆర్డీఓ వాసుచంద్ర, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 73 ఫిర్యాదులు



**గద్వాల మే19(ప్రజాజ్యోతి ప్రతినిధి):** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులకు సూచించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ సమస్యల పరిష్కారానికి ప్రజల నుండి 73 ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలను సమర్పించారు. వచ్చిన అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ,సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ,ఆర్డీఓ శ్రీనివాస రావు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ముఖ్య మంత్రి రేవంత్, మంత్రి వర్గానికి.. కొండారెడ్డి పల్లి లలో ఘనంగా స్వాగతం

**(ప్రజాజ్యోతి) వంగూరు మే 19 :** కొండారెడ్డి పల్లి గ్రామంలో హనుమాన్ దేవాలయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులకు పురోహితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం వేద బ్రాహ్మణులు పూర్ణ కుంభం తో మంగళం వాయిద్యాలతో ఆహ్వానం పలికారు. ఆనంతరం ఆశీర్వాదం అందించారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వెంట ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క స్పీకర్ గడ్డం వరప్రసాద్,మంత్రులు ఉత్తమం కూమార్, దామోదర్ రాజనర్సింహ,కోమటి వెంకట్ రెడ్డి, దుద్దిల శ్రీధర్ బాబు , పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు,సీతక్క, కొండ సురేఖ , ఎమ్మెల్యేలు అచ్చంపేట వంశీకృష్ణ ,కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి,షాధనగర్ ఎమ్మెల్యే శంకర్, మహబూబ్నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి లకు స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు. కొండారెడ్డి పల్లి గ్రామంలో హనుమాన్ దేవాలయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులకు పురోహితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం వేద బ్రాహ్మణులు పూర్ణ కుంభం తో మంగళం వాయిద్యాలతో ఆహ్వానం పలికారు. ఆనంతరం ఆశీర్వాదం అందించారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వెంట ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క స్పీకర్ గడ్డం వరప్రసాద్,మంత్రులు ఉత్తమం కూమార్, దామోదర్



రాజనర్సింహ,కోమటి వెంకట్ రెడ్డి, దుద్దిల శ్రీధర్ బాబు , పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు,సీతక్క, కొండ సురేఖ, ఎమ్మెల్యేలు అచ్చంపేట వంశీకృష్ణ ,కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి,షాధనగర్ ఎమ్మెల్యే శంకర్, మహబూబ్నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి లకు స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# ధాన్యాన్ని మిల్లులలో వేగంగా దించుకునేలా చర్యలు తీసుకోవాలి

**వనపర్తి ప్రతినిధి, మే 19 (ప్రజా జ్యోతి):** జిల్లాలో రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లుల వద్ద ఎక్కువ సమయం నిలపకుండా వేగంగా దించుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఈ వెంకటేశ్వర్లు తో కలిసి రైస్ మిల్లర్ అసోసియేషన్ సభ్యులతో, ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత మిల్లులు, గోడౌన్లకు తరలించేందుకు ట్రాన్స్పోర్టేషన్ సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ధాన్యాన్ని మిల్లుల వద్ద ఒక రోజుకు మించి ఎక్కువ నిలపవద్దని వేగంగా దించుకునేలా ఏర్పాట్లు చేయాలన్నారు. మిల్లులో ధాన్యం దించుకోవడానికి కావలసిన లేబర్ ను ఏర్పాటు చేసుకోవాలన్నారు. తేమ, తాలు పేరుతో తరుగు పేరు చెప్పి రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని మిల్లర్లకు సూచించారు. రైతులకు వేగంగా నగదు జమ అయ్యేవిధంగా అన్లోడింగ్ ప్రక్రియ వేగవంతం కావాలన్నారు. ట్రాన్స్పోర్టర్లు సైతం టెండర్ లో ప్రతిపాదించిన విధంగా లారీలను



అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. లారీల సంఖ్యను పెంచాలని సూచించారు. అందుకు విరుద్ధంగా వాహనాలు బయట తిరిగితే చర్యలు తీసుకోవాలని డీటీవోకు ఆదేశించారు. లేబర్ సమస్య విషయంలో జిల్లా లేబర్ అధికారి ని సంప్రదించి పరిష్కారం అయ్యే విధంగా ముందుకెళ్లాలన్నారు. మిల్లర్లు తమ సొంత వాహనాలు ఉంటే ధాన్యం ట్రాన్స్పోర్ట్ కు వినియోగించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. సమావేశంలో పౌరసరఫరాల డి ఎం జగన్ మోహన్, జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు నాయక్, మార్కెటింగ్ అధికారి, రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షుడు, ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన ఇన్చార్జి తాసిల్దార్ మాధవి

**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి):** మే 19 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన ఇన్చార్జి తాసిల్దార్ మాధవి గండీడ్ మండల పరిధిలో సోమవారం నాడు వెన్నచెడ్. రంగారెడ్డిపల్లి. గండీడ్. వివిధ గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి అనంతరం వారు మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని తూనికల కొలతల విషయంలో ఎలాంటి మోసం జరగకుండా రైతులకు లాభం చేకూరేటట్లు పనిచేయాలని అక్కడున్నటువంటి సిబ్బందికి తెలిపారు. రైతుల దాన్యం కొనుగోలు విషయంలో ఎక్కడైనా తూనికల కొలతల విషయంలో మోసం చేసినట్లు తెలిస్తే కొనుగోలు కేంద్రాల్లో పని చేస్తున్నటువంటి వారిపై చర్యలు ఉంటాయని ఆమె అన్నారు. రైతులు పండించిన పంటను లారీలు లేక అక్కడక్కడ కొనుగోలు కేంద్రాల్లోనే వరి ధాన్యం నిల్వ ఉన్నట్లు వారు తెలిపారు. ఇట్టి విషయంపై సివిల్ సప్లై జిల్లా అధికారి అయినా డి. ఎం తో ఫోన్ లో మాట్లాడి లారీలను కొనుగోలు కేంద్రాలకు అందుబాటులో ఉండేటట్లు చూడాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది ఆర్ ఐ యాసీన్. రుక్మిణి.రామచంద్రయ్య. కొనుగోలు కేంద్రాల సిబ్బంది రైతులు





తదితరులు పాల్గొన్నారు.